
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8। కనిష్ఠం 24.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

శనివారం 21 సెప్టెంబరు 2024

పంట	పాత ధర(క్వింటాలుకు)	కొత్త ధర
వరి	రూ.2203	రూ.2320
పత్తి	రూ.7020	రూ.7521
కందులు	రూ.7000	రూ.7550
మొక్కజొన్న	రూ.2090	రూ.2225
జొన్న	రూ.3225	రూ.3421
సోయా	రూ.4600	రూ.4892
వేరుశనగ	రూ.6377	రూ.6783
నువ్వులు	రూ.8635	రూ.9267



● పత్తి పంటలో దౌర కొడుతున్న రైతులు

పంటలకు మరింత.. మద్దతు



- అక్టోబరు నెల నుంచే పెరిగిన మద్దతు ధరల వర్తింపు
- పప్పు ధాన్యాలకు రూ.550, పత్తికి రూ.501 వరకు పెంపు
- మొత్తం 14 రకాల పంటలకు మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం
- మద్దతు ధరల ప్రకటనతో అన్నదాతల్లో మొదలైన ఆనందం
- ఇప్పటికే ఉచిత విద్యుత్‌తో పాటు రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- 'రైతు భరోసా' అమలుకు కసరత్తు
- జిల్లావ్యాప్తంగా ఈసారి 5.72 లక్షల ఎకరాల్లో సాగవుతున్న పంటలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర దక్కక పోవడంతో యేటా నష్టాలే మిగులుతున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. ఈ యేడు పంటలకు మరింత మద్దతు ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో అన్నదాతల్లో కొంత ఆనందం కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2024-25కి గాను వివిధ రకాల పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్‌తో పాటు వానాకాలం, యాసంగి సీజన్‌లో రైతు బంధు పథకాన్ని అమలు చేస్తోంది. అలాగే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట ఏడాదికి ఎకరాన రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. త్వరలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కానీపెరిగిపోతున్న పెట్టుబడులతో మద్దతు ధరలు ఏమూలన సరిపోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఈసారి జిల్లా సాధారణ సాగు విస్తీర్ణం 5లక్షల 72వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఇందులో అత్యధికంగా పత్తి, సోయా, కంది పంటలను సాగు చేస్తున్నారు. గత రెండు మూడేళ్లుగా పత్తికి మద్దతును మించిన ధర పలకడంతో పత్తి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఈసారి జిల్లాలో 4లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగవుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. తేమా, నాణ్యత వివిధ కారణాల చేత కనీస మద్దతుధర దక్కడం లేదంటున్నారు. దీంతో గత్యంతరం లేక రైతులు వచ్చిన ధరకే అమ్మేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అక్టోబరు 2 నుంచి అమల్లోకి..

కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంట ఉత్పత్తులకు మద్దతు ధరలను ప్రకటించడంతో జిల్లా రైతులకు ప్రయోజనం కలుగనుంది. పెరిగిన మద్దతు ధరలు అక్టోబరు 2 నుంచి అమల్లోకి రానున్నాయి. అంటే వానాకాలం పంటలకు పెరిగిన మద్దతు ధరలు వర్తించే అవకాశం ఉంది. జిల్లాలో అధికంగా పండించే కంది, పత్తి, సోయా పంటలకు మద్దతుధర పెరగడం రైతులకు కలిసి వస్తుంది. గతేడు పత్తి పంటకు రూ.7,020ల ధర కాగా, ఈసారి రూ.501 పెంచడంతో పత్తి క్వింటాలుకు రూ.7,521 దక్కనుంది. అలాగే కందులకు గతేడు రూ.7వేలు ఉండగా.. ఈసారి మాత్రం గరిష్ఠంగా రూ.550 మద్దతు ధరను పెంచింది. దీంతో క్వింటాలు కందులకు రూ.7,550 మద్దతు ధర దక్కనుంది. గత రెండు మూడేళ్లు గా పత్తికి మద్దతును మించి ధర పలుకడంతో ప్రైవేట్‌కు అమ్మేందుకే రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ఈసారి కూడా అవే పరిస్థితులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కందులకు సరిపడా మద్దతుధర రావడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే కందులను తరలించే అవకాశం కనిపిస్తోంది. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, మొక్కజొన్న రూ.2225, జొన్న రూ.3421, సోయా రూ.4892 దక్కనుంది.

ప్రభుత్వ మద్దతు సరిపోవడం లేదు

: జడల శ్రీనివాస్, రైతు, బజార్‌హత్నూర్ మండలం



కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు ఏమూలన సరిపోవడం లేదు. మరికొంత మద్దతు ధరను పెంచితే రైతులకు మేలు జరిగేది. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తున్నా.. అధికారులు మాత్రం అమలు చేయకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. పంటను అమ్మేందుకు పడరాని పాట్లు పడుతున్నాం. మార్కెట్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకొస్తే బాగుంటుంది. తేమ శాతం పేరిట పత్తిలో కోతలు విధించడంతో కొంత మందికే మద్దతు ధర దక్కుతోంది.

పత్తి వైపే పరుగులు

ప్రతియేటా పెరుగుతూ వస్తున్న మద్దతు ధరతో జిల్లా రైతులు పత్తి వైపే పరుగులు పెడుతున్నారు. ఈయేడు నాలుగు లక్షల ఎకరాలకుపైగా పత్తి పంట సాగైందంటే పరిస్థితి అర్థమవుతుంది. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం ఘననీయంగా పెరిగింది. జిల్లాలో పత్తి పంటకు అనుకూలమైన వాతావరణం, నల్లరేగడి నేలలు అందుబాటులో ఉండడంతో పత్తి వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఈసారి రికార్డు స్థాయిలో పత్తి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు కలిసి వస్తే రైతులకు పత్తి పంట బంగారమే కానుంది. ప్రతియేటా మద్దతు ధరకు విధిస్తున్న నిబంధనలు సడలించాలని రైతులు కోరుతున్నారు. తేమ శాతంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. తేమ శాతాన్ని గుర్తించే సాంకేతిక పరిజ్ఞానంలో లోపాల కారణంగా సరైన గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు చెబుతున్నారు. అధికారులు వివిధ రకాల సాకులు చూపడంతో మద్దతు ధర దక్కడంలేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు.



సంక్షిప్త సమాచారం

నవంబరులో రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు : పీవో

ఉట్నూర్, సెప్టెంబరు 20: నవంబరు మొదటి వారంలో ఉట్నూర్ కేంద్రంగా కొమురంభీం క్రీడా ప్రాంగణంలో గిరిజన క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పాఠశాల స్థాయిలో శనివారం క్రీడలు నిర్వహించాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల బాలబాలికలకు 14, 17 ఏళ్ల మధ్య పోటీలు ఉంటాయన్నారు. ఒకటి జనవరి 2011 తర్వాత జన్మించిన వారు 14 ఏళ్ల విభాగంలో, అలాగే ఒకటి జనవరి 2008 తర్వాత జన్మించిన వారు 17 ఏళ్ల విభాగంలో పాల్గొనడానికి అర్హులు అన్నారు. ఈనెల 24న డివిజన్ పోటీలకు పాఠశాలల నుంచి 15 మంది విద్యార్థుల వంతున హాజరు అవుతారన్నారు. 27న జోనల్ స్థాయి ఎంపిక పోటీలు ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురం క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ప్రతీ డివిజన్ నుంచి వంద మంది క్రీడాకారులు పోటీలకు హాజరవుతారన్నారు. జోనల్ స్టైల్‌లో ప్రతిభ కనబరిచిన వారు నవంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో పాల్గొంటారన్నారు. డివిజన్, జోనల్ స్థాయి పోటీలు విజయవంతం అయ్యేలా ఉమ్మడి జిల్లాలోని డీడీలు, డీటీడీవోలు, ఏటీడీవోలు, ఏసీ ఎంవోలు, క్రీడా అధికారులు కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రబీ సాగుకు ముందే.. తీవ్రమైన విద్యుత్ కోతలు

బోథ్, సెప్టెంబరు 20: వర్షాకాలం ముగిసిపోతుండటంతో పాటు రబీ పంటలు సాగుకు మరో నెల రోజుల సమయం ఉంది. సోయాబీన్ పంట కోతకు వస్తుండటంతో రైతులు రబీ సాగుపైన దృష్టిసారిస్తున్నారు. మరో వైపు పత్తి పంట ప్రస్తుతం పూత, కాత దశలో ఉండటంతో ప్రస్తుతం పంటలకు నీటి తడులు అవసరం ఉంది. దీంతో విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. ఇదే సమయంలో అనధికార విద్యుత్ కోతలు పెరిగిపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. రెండు రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. రబీ పంటల సీజన్ సమయంలో విద్యుత్ కోతలు ఇలాగే ఉంటే పంటల సాగు కష్టమేనని రైతులంటున్నారు. ఏది ఏమైనా జిల్లా యంత్రాంగం పంటలు సాగును దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కోతలు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్నూర్, సెప్టెంబరు 20: మండలంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ సేవల అంతరాయం ఉంటుందని శాఖ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33లెవల్ కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు పనులు చేయాల్సి ఉందని, మధ్యాహ్నం 2గంటల నుంచి నాలుగు గంటల సమయం వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించగలరని అధికారి పేర్కొన్నారు.

'పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలతోపాటు ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లాకేంద్రంలోని బల్దియా కార్యాలయం ఎదుట మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కనిష్ఠ వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కార్మికులకు సెలవులు మంజూరు చేయాలన్నారు.

సిబ్బంది ఎక్కువ.. పని తక్కువ!

● డ్యూటీ మీద భయం లేదా? అంటూ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన ఆగ్రహం ● తలమడుగులో ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో



సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకుంటూ..

తలమడుగు, సెప్టెంబరు 20: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఎక్కువగా ఉన్నప్పటికీ.. వారి పనితీరు సక్రమంగా లేదని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన మనోహర్ మండిపడ్డారు. శుక్రవారం తలమడుగు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో విష జ్వరాలు విజృంభిస్తున్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో నలుగురు స్టాఫ్ నర్సులు, సూపర్ వైజర్లు, సిబ్బంది ఉన్నప్పటికీ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య ఎందుకు పెరగడం లేదన్నారు. గత సంవత్సరం అక్టోబరు, సెప్టెంబరు మాసాల్లో 20 నుంచి 30 ప్రసవాలు జరిగితే.. ఈ సంవత్సరం 10 కూడా ఎందుకు దాటడం లేదన్నారు. డ్యూటీ మీద ఎవరికీ భయం లేకుండా పోయిందన్నారు. ఎప్పుడు వస్తారు? ఎప్పుడు వెళ్తారు? మీకే తెలియదు అన్నారు. తలమడుగు ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారని, అయినా సిబ్బంది తీరు మారడం లేదన్నారు. అంతేకాకుండా కొంత మంది సిబ్బంది సెలవు మంజూరు లేకున్నా వెళుతున్నారన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో రిజిష్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం గ్రామాల్లోని పలు వీధుల గుండా పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇందులో ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్య సిబ్బంది శైలజ, సత్యశీల, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 20: ఇళ్లు లేని పేదలు ఇళ్లు కట్టుకోవడానికి త్వరలోనే నియోజకవర్గంలో ఇందిరమ్మ పథకం కింద మూడున్నర వేల ఇళ్లు మంజూరు చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల అమలుకు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. త్వరలోనే అర్హులకు రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వంలో తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. సాంకేతిక కారణాలతో రుణ మాఫీ కానీ, రైతులకు త్వరలోనే మాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, నాయకులు ఎండీ మసూద్, సోమోరే నాగోరావు, పవార్ దుదరాం, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

● పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఉట్నూర్: పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖయ్యుం, లింగంపల్లిచంద్రయ్య, ఇక్బాల్, అజీమ్, అన్సారీ, దేవానందం, సుశీల్, తదితరులున్నారు.



ఇంద్రవెల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్



ఉట్నూర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, పీవో, ఎస్పీ, సబ్ కలెక్టర్లు

నేడు ఉట్నూర్‌లో మంత్రి సీతక్క పర్యటన

ఉట్నూర్, సెప్టెంబరు 20: జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క శనివారం ఉట్నూర్‌లో పర్యటిస్తారని జిల్లా అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఉట్నూర్ మండలకేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలకు కావాల్సిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తా, ఎస్పీ గౌస్‌ఆలం, సబ్ కలెక్టర్ యువరాజ్‌మర్మాట్, ఐటీడీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారన్నారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా కోళ్ల పెంపకం, మానసిక వికలాంగుల వికాసం స్కూల్, నూతనంగా నిర్మించిన బీఈడీ కాలేజిని పరిశీలించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ఏపీవో జనరల్ వసంతరావు, ఐటీడీఏ ఈఈ రాథోడ్‌భీమ్ రావు, బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ మేస్రం మనోహర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

'నిర్వాసితులకు న్యాయం చేయాలి'

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసం భూములు సేకరిస్తున్న అధికారులు భూ నిర్వాసితులకు, రైతులకు మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ.40 లక్షలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు లంక రాఘవులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్ గూడ గ్రామంలో నిర్వహించిన మహా సభల్లో అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాటాడుతూ రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాసితులకు న్యాయం చేసే వరకు రాజీలేని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కిరణ్, నాయకులు నేళ్ల స్వామి, కె ఆశన్న, డి స్వామి, ఎం గంగారెడ్డి, బి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో బంద్‌కు పిలుపునిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

● ఆదివాసీ సంఘాల నాయకుల పిలుపు

సిరికొండ, సెప్టెంబరు 20: శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని మండల ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై హత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలకు డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా బంద్‌కు మండలంలోని వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు అమృత్‌రావ్,మారుతి, అనిల్‌కుమార్, భగవంత్‌రావ్, నాగోరావ్,యాదవ్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు ప్రతిఒక్కరూ సహకరించాలి

● ఆదివాసీ సంక్షేమ పరిషత్

ఉట్నూర్: ఉమ్మడి జిల్లా రాయిసెంటర్ పిలుపు మేరకు ఆదివాసీ సంఘాల ఉద్యమాలు తీవ్రతరం చేస్తున్నామని, ఇందులో భాగంగా తలపెట్టిన శనివారం నాటి రాష్ట్ర బంద్‌కు ప్రతీఒక్కరు సహకరించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవవారం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని జైనూర్ సంఘటనకు బాధ్యుడైన వ్యక్తిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా ప్రభుత్వం కేసును పరిష్కరించి నిందితున్ని కఠినంగా ఉరి తీయాలి అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుమ్ర జైతు, ఆర్క రమేష్, సెడ్మకి వినోద్, పూసం ఇస్న, టి.సంతోష్‌లు పాల్గొన్నారు.

బోథ్: ఈనెల 21న శనివారం తెలంగాణ బంద్‌కు సహకరించాలని మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం సోనాల రాయి సెంటర్ పరిధిలోని ఆయా గ్రామాల పటేల్‌లు విలేకరులతో మాట్లాడారు. సోనాల మార్కెట్ పరిధిలో వ్యాపార వర్గాల వారు బంద్‌కు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
శాంతి 70ఎంఎం - నారాయణగూడ	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీసాయిరాజ 70 - ముషీరాబాద్	వైజయంతి 70 ఎ/సి - నాచారం
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్	సాయిరంగ 70 - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి	విజేత 70 ఎ/సి - బోరబండ
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	విమల్ 70 ఎ/సి - బాలానగర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్	శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
రంగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	మరియు మీ అభిమాన థియేటర్లలో

దొంగ అరెస్టు

● వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: పెరోల్‌లో ఉండి తప్పించుకొని తిరుగుతున్న పది సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైది, ఆటో దొంగతనం కేసులో అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, రెండో పట్టణ సీఐ కరుణాకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యానగర్‌కు చెందిన అవైజ్‌కు చెందిన ఆటో ఈనెల 18న ఇంటి ఎదుట నుంచి దొంగతనం అయినట్లు ఫిర్యాదు చేశారు. ఆ ఆటోను దొంగలించిన వ్యక్తిని ఎస్సై విష్ణు ప్రకాష్, పీసీ రమేష్ పట్టుకున్నారన్నారు. నిందితుడిని విచారించగా అతను సయ్యద్ అలీమ్ అని తెలిపాడని పేర్కొన్నారు. అలీమ్ గతంలోనూ దొంగతనం కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారన్నారు. అలాగే ఓ బాలిక ఆత్యాచా రం కేసులో 10సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారన్నారు. అలీమ్ 30 రోజుల పెరోల్‌పై అప్పటి నుంచి తప్పించుకొని తిరుగుతున్నాడన్నారు. 24 గంటల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ కరుణా కర్, ఎస్సై విష్ణు ప్రకాష్, ఐడీ పార్టీ సిబ్బంది రమేష్, నరేష్, క్రాంతి పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

తలమడుగు, సెప్టెంబరు 20 : మండలంలోని ఝరి గ్రామానికి చెందిన బురుగు సుజాత(36) అనే వివాహిత శుక్రవారం తమ చేనులోని వ్యవసాయ బావిలోకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు సుజాత 10 సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతుందన్నారు. చికిత్స అందించిన నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై మానసికంగా బాధపడేదన్నారు. బాధను భరించలేక శుక్రవారం తమ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తలమడుగు పోలీసులు తెలిపారు. తండ్రి జక్కుల విఠల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు.

వీధి కుక్కల దాడిలో ఆరుగురికి గాయాలు


ఆదిలాబాద్, సెప్టెంబరు 20: ఆదిలాబాద్‌లోని గాంధీనగర్‌లో కుక్కల బెడద ఎక్కువైంది. కాలనీలో శుక్రవారం ఆరుగురిపై వీధి కుక్కలు దాడి చేయగా వారికి చేతులకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మరోవైపు కుక్కల బెడదను నివారించాలని గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ ప్రెసిడెంట్ సైఫుద్దీన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్‌కు వినతి పత్రం అందజేశారు.


నోట్ పుస్తకాలు, పలకలను పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ


ఆదిలాబాద్, సెప్టెంబరు 20: విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని స్మైల్ సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ అన్నారు. గురువారం స్మైల్ సొసైటీ ప్రతినిధి గుర్నూరె రామకృష్ణ జన్మదిన సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని దుర్గానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వామి, సభ్యులు భూరే సురేష్, మహేందర్ యాదవ్, రాహుల్, నసీర్ పాల్గొన్నారు.

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	11.05am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	4.20pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	1.25pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	4.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	10.25pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	11.25am
జె.పి.సినిమాస్ - చందానగర్	1.25pm

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి

హీరో విశ్వంత్ (కేరింత ఫేమ్) నటించిన 'మ్యూజికల్ లవ్‌స్టోరీ'



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.15pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.20pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.30am

RELEASING BY SAHASRA ENTERTAINMENTS THRO PARAM JYOTHI FILMS 9848028739,9299999549

విజయవంతమైన 3వ వారం



సెన్సేషన్ సన్‌షైన్ 70ఎంఎం - ఖైరతాబాద్ 6.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.45,8.35	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.45pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.55pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.20
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.20pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.15pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30,7.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,10.15
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 5.05pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 2.00,8.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30pm	స్కైమాల్ - సనత్‌నగర్ 1.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.20pm	లక్ష్మీకళ - మూసాపేట్ 2.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.30,6.40,9.50	మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,5.25,11.15	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.55,7.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30pm	

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30	లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am

అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 11.30,6.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am	సినిమాస్ - చందానగర్ 2.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am	సినీటౌన్ - మియాపూర్ 1.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.50pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm

NTR CINEMAS 9030161717




సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (ఆదివారం నుండి)
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	
ఆట్రియమ్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి		



బడిలో బాలశక్తి

● విద్యార్థుల కోసం ప్రయోగాత్మకంగా కార్యక్రమం ● జిల్లాలో 52 ప్రభుత్వ పాఠశాలల ఎంపిక
● 6 నుంచి 12వ తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

నిర్మల్, సెప్టెంబరు(ఆంధ్రజ్యోతి)20: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సామాజిక పరిపాలన, ఆరోగ్య పరమైన, ఆర్థికపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో బాలశక్తి అనే కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఇక్కడి సామాజిక ఆర్థిక పరిస్థితులను స్వయంగా తెలుసుకొని ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నా హైస్కూల్ స్థాయి విద్యార్థులకు మాత్రం ఎలాంటి పోషకాహారాలు అందడం లేదన్న అంశాన్ని కలెక్టర్ తమ తనిఖీల సందర్భంలో గుర్తించారు. ఎలాగైనా పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు సరైన పోషకాహారంతోపాటు అన్ని రకాల అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్న లక్ష్యంతో ఆమె జిల్లా విద్యాధికారులతో సమావేశమై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో బాలశక్తి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. జిల్లాలో మొదట 52 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని తలపెట్టారు. కాగా హైస్కూల్ స్థాయిలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులను, జూనియర్ కాలేజీ స్థాయిలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే విషయంలో సరైన అవగాహన లేకపోవడం, అలాగే వారికి పోషకాలతో కూడిన భోజనం అందకపోతుండడంతో వారంతా శారీరకంగా, మానసికంగా బలహీన పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిద్వారా ఆ విద్యార్థులు చదువుల్లో రాణించకపోతుండడం, పోటీపరీక్షలకు అర్హతలు సాధించలేకపోతుండడం సమస్యగా మారుతోంది. దీంతోపాటు సమాజంలో తాము ఎలా బతుకగలుగుతామన్న ధైర్యం కూడా వారికి లభించడం లేదు. అయితే అధికారులు దీంతో పాటు మరికొన్ని అంశాలను ప్రామాణికంగా తీసుకొని వారందరికీ పోషకాహారంతో కూడిన భోజనంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, క్షేత్ర పర్యటన అనుభావాలు, నైపుణ్యాభివృద్ధి, సాధికారత వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. దీంతోపాటు విద్యార్థులకు బ్యాంకింగ్‌రంగం అందించే సేవలు, సైబర్ నేరాలు, గ్రామ మండల, స్థాయిలో పౌరసేవలు, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, న్యాయ స్థానం, గ్రామపంచాయతీ, కోర్టులు, డీహెచ్‌సీ, మీసేవ, అంగన్‌వాడీ కేంద్రాలను కూడా వీరికి సంరక్షణ కల్పించనున్నారు. ఇక్కడ జరిగే అన్ని కార్యక్రమాలు విద్యార్థులకు వివరించి వారికి ఈ అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన వచ్చేటట్లు చొరవ తీసుకోనున్నారు. మొత్తానికి బాలశక్తి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వరంగా మారబోనుందంటున్నారు.

ప్రయోగాత్మకంగా 52 పాఠశాలల ఎంపిక

జిల్లాలో ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన 52 పాఠశాలల్లో బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేయతలపెట్టారు. కలెక్టర్ చొరవతో అమలు కానున్న ఈ కార్యక్రమానికి విద్యాశాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టింది. ఎంపిక చేసిన అన్ని అంశాలపై విద్యార్థులంతా పూర్తిస్థాయిలో పట్టుసాధించి ఆ తర్వాత పాఠశాలలు, తమ ఇళ్లల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్న విద్యార్థులకు అన్ని అంశాలతోపాటు బ్యాంకింగ్ రంగంపై కూడా అవగాహన పెంపొందించనున్నారు. కాగా అంగన్‌వాడీ కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, ప్రాజెక్టులు, వ్యవసాయ పరిశోధన కేంద్రాలకు విద్యార్థులను ఫీల్డ్‌విజిట్ పేరిట తీసుకవెళ్లనున్నారు. 20మంది చొప్పున ప్రత్యేక బృంధాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ కార్డు తయారు చేయించే విధానంపై ప్రభుత్వం నిమగ్నమైంది.

విద్యార్థులను అన్నిరంగాల్లో బలోపేతం చేయడమే లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరినీ మానసికంగా, శారీరకంగా బలపడేటట్లు చేయడమే బాలశక్తి కార్యక్రమ లక్ష్యంగా పేర్కొంటున్నారు. ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన 52 పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ కార్డు తయారయ్యేట్లు చర్యలు తీసుకోబోతున్నారు. ఈ కార్డు ఆధారంగా వ్యక్తిగత పరిశుభ్రత, వారి ఆరోగ్య పరిస్థితులు, వారికిఅందుతున్న పౌష్టికాహారం, వారు తరుచుగా వ్యాధులకు గురవ్వడం అలాగే ఒత్తిడి జయించడం, స్వీయ రక్షణ లాంటి అంశాలపై విద్యార్థులకు సంబంధిత యంత్రాంగం వివరించనుంది.

అందరి భాగస్వామ్యంతో..

బాలశక్తి కార్యక్రమాన్ని సమాజంలోని అన్నివర్గాల సహకారంతో సమన్వయంగా అమలు చేయాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. దీనికి అనుగుణంగా ఎంపిక చేసిన పాఠశాలల్లోని పూర్వ విద్యార్థుల సహకారం అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ, మండల స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సహయక సంఘాలు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, లీడ్‌బ్యాంక్ అధికారులు, సిబ్బంది, గ్రామీణఅభివృద్ధి శాఖ అధికారులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీచేయడం చర్చనీయాంశమవుతోంది. ఏ ఒక్కరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగదన్న భావనతోనే కలెక్టర్ సమాజంలోని అన్నివర్గాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాల్సిందిగా కోరుతున్నారు.

బాలశక్తితో అనేక ప్రయోజనాలు: కలెక్టర్

నిర్మల్‌కల్చరల్, సెప్టెంబరు20: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బాలశక్తి కార్యక్రమంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాలశక్తి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని పట్టణంలోని కస్బా మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్య, నైపుణ్యాభివృద్ధి తదితరవాటివి చేర్చారన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ గురుకులాల్లో చదివే 6 నుంచి 12వరకు చదివే విద్యార్థులకు అమలు చేయాలన్నారు. క్షేత్ర పర్యటనలు, అనుభవాలు, నైపుణ్యాభివృద్ధి సాధికారిత అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో విద్యార్థులకు అందే సేవలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తారన్నారు. పాఠశాలల్లో వైద్య శిబిరాల ఏర్పాటు, హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, వ్యాధులు, ఒత్తిడిని ఎదుర్కోవడం, స్వీయ రక్షణ అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, పేరెంట్స్ కమిటీలు, ఎన్జీవోలు, ఆశావర్కర్లు, మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. సమన్వయంతో పని చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్ రెడ్డి, వైద్యాధికారి రాజేందర్, తహసీల్దార్ స్వాతి, ఎంఈవో శంకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

డెంగ్యూతో డిగ్రీ విద్యార్థిని మృతి

భైంసా, సెప్టెంబరు 20: పట్టణంలోని ఏపీ నగర్‌కాలనీకు చెందిన డిగ్రీ విద్యార్థిని డెంగ్యూతో మృతిచెందింది. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీనగర్ కాలనీకు చెందిన ప్రీతి (21) విద్యార్థిని గత ఐదురోజులుగా తీవ్రమైన జ్వరంతో అస్వస్థతకు గురైంది. కుటుంబీకులు మూడు రోజులుగా స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్సలు అందించారు. బుధవారం రక్తపరీక్షల్లో సదరు యువతి డెంగ్యూ బారిన పడ్డట్లుగా నిర్ధారణ అయినట్లుగా తెలిసింది. గురువారం రక్తకణాలు తక్కువవడంతో యువతి ఆరోగ్యం క్షీణించి ప్రాణాపాయ స్థితికి చేరింది. దీంతో ఇక్కడి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు రాత్రివేళలో నిజామాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చేరిన కొద్ది సమయంలోనే ప్రీతి మృతిచెందింది. ఇటీవలే డిగ్రీ పూర్తి చేసిన ప్రీతి పీజీ ప్రవేశ పరీక్ష కోసం సిద్ధమవుతున్నట్లు తెలిసింది.


ప్రీతి (ఫైల్)

డిగ్రీ కళాశాలను పరిశీలించిన ప్రిన్సిపాల్

● వారంలో తరగతులు ప్రారంభిస్తామని వెల్లడి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బుచ్చయ్య

ముథోల్, సెప్టెంబరు 20: ముథోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని శుక్రవారం ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత భవనాన్ని హ్యాండోవర్ చేసుకున్నామని తెలిపారు. కళాశాల ప్రారంభానికి సంబంధించి తదుపరి చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు. వారంరోజుల్లో తరగతులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.భీమ్‌రావ్, గుంత సుధాకర్, డా.ఓంప్రకాష్, బీడీసీ అధ్యక్షుడు గుంజల నారాయణ, రోళ్లరమేష్, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, కిషన్, ఎస్.గంగాధర్, బి. శంకర్, అశోక్, తదితరులున్నారు.

పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 20: మండలంలోని కనకాపూర్ గ్రామంలో శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను సూచి పారిపోతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారురు. వారిని విచారించగా గురువారం రాత్రి కనకాపూర్ గ్రామ శివారులో గల హనుమాన్ ఆలయంలోని హుండీ పగులగొట్టి రూ. 1500 దొంగిలించిన దొంగలని తేలింది. వీరు జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన గంధం అర్జున్, గంధం నరేష్‌లుగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమలత తెలిపారు.

'కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు పెంచాలి'

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు20: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, నాన్‌పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థలైన సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ ఇతర కార్పొరేషన్లలో వేల సంఖ్యలోని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను పర్మినెంట్ చేయకుండా దశాబ్దాల తరబడి పని చేయిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్‌పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. క్యాంపెయి న్ ముగింపులో సెప్టెంబరు 28న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు, సెప్టెంబరు 30న చలో లేబర్ కమిషనరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికవర్గానికి సీఐటీయూ పిలుపునిచ్చారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలి: డీఈవో

నిర్మల్‌కల్చరల్, సెప్టెంబరు 20: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలని డీఈవో రవీందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలు తనిఖీ చేసి ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలని అన్నారు. రూం టు రీడ్ సంస్థ విద్యార్థులకు ఆకర్షణీయ రంగు రంగుల కథల పుస్తకాలు అందిస్తున్నారన్నారు. పఠనా నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు. ఏఎంవో నర్సయ్య, రిసోర్స్ పర్సన్ విజయ్ కుమార్, రూమ్ టు రీడ్ ప్రతినిధి రవి, పరీక్షల అధికారి పద్మ, సెక్టోరియల్ అధికారి రాజేశ్వర్, ఎంఈవోలు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రెసిడెంట్‌ను కలిసిన ఓబీసీ నాయకులు

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 20: నూతనంగా ఎన్నికైన టీపీ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఛాంబర్‌లో ఓబీసీ రాష్ట్రనాయకులు అనుముల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించాంు. జిల్లాల పర్యటనకు కార్యకర్తలను కలుసుకోవడానికి త్వరలో వస్తాన న్నారని ఆయన తెలిపారు. ఇందులో ఓబీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు20: జిల్లాకేంద్రం పెన్షనర్ల సంఘ భవనంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏ.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వాటర్ ప్యూరీఫై విరాళం

కుంటాల, సెప్టెంబరు20: కుంటాల స్థానిక బీసీ వసతి గృహంలో విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు వాటర్‌ప్యూరీఫైను పెండ్‌పెల్లి పాఠశాల ప్రధానో పాధ్యాయులు అమృతం విరాళంగా అందజేశారు.

హిందీ దివాస్ వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: హిందీ భాష వచ్చిన వారు దేశంలో ఎక్కడైనా స్థిరపడవచ్చని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో హిందీ భాషా సేవా సమితి ఆధ్వర్యంలో హిందీ దివాస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాష ప్రాముఖ్యతను వారు తెలిపారు. హిందీ భాషాభివృద్ధికి శివరాం, ప్రకాష్ గౌడ్ ఎనలేని సేవలు చేశారన్నారు.

'కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: ఆర్టీసీ సంస్థ ద్వారా కల్పిస్తున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్గో మేనేజర్ బిపాల్ అన్నారు. ప్రజలకు కార్గో సేవలపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం టీజీఎస్ ఆర్టీసీ కార్గో విభాగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్గో ద్వారా తక్కువ వ్యయంతో వేగంగా గమ్యం చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది కె.సాయన్న, ఎస్‌కె అన్సర్, మహేశ్వర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమంగా విక్రయిస్తే చర్యలు

తలమడుగు, సెప్టెంబరు 20: పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తే.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ఇతర వస్తువులు అక్రమంగా విక్రయించవద్దన్నారు. ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా త్వరలో రేషన్ కార్డులు జారీ కానున్నాయని, అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్ కార్డు అందేవిధంగా చూడాలన్నారు. డీలర్లకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తెలపాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆరోగ్య మిత్రల ఆందోళన

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: 17 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సేవలు అందిస్తున్న ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో 60 ప్రకారం వేతనం రూ.22,750 ఇవ్వాలని ఆరోగ్య మిత్రల వేతనాలు ట్రస్ట్ ద్వారా చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్రలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం సభ్యత్వ నమోదు

గుడిహత్నూర్, సెప్టెంబరు 20: కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఆడే శీలతో పాటు పలువురు మహిళలు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మంచికంట్ల ఆశమ్మ, ప్రధాన కార్యదర్శి మంథని సోనియా, మండల మహిళా అధ్యక్షురాలు ఉయిక అనసూయ, తదితరులు పాల్గొన్నారు.


గుడిహత్నూర్‌లో సభ్యత్వం తీసుకుంటున్న ఆడే శీల


బోథ్‌లో నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు


నేరడిగొండలో గణనాథుడితో యువకులు

బోథ్‌లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

● ప్రత్యేక పోలీసు బలగాలతో అడుగడుగునా నిఘా

బోథ్, సెప్టెంబరు 20: మండల కేంద్రంలో ఘనంగా నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని దాదాపు 25 గణేష్ మండపాల నుంచి గణనాథులను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక సీఐ రమేష్, ఎస్సై ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాల నిఘా నీడన నిమజ్జనానికి తరలివెళ్లాయి. యువకులను ఉత్సాహపరుస్తూ నిమజ్జనం ప్రశాతంగా జరిగే విధంగా పోలీసులు వ్యవహరించారు. అంతేగాక ఎలాంటి అల్లర్లు జరుగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కొంత మందిని బైండోవర్ చేయడంతో ప్రశాంతంగా నిమజ్జనం జరిగింది. గ్రామం సమీపంలోని పెద్దవాగు వద్ద క్రేన్ ఏర్పాటు చేయడంతో వాగులో గణనాథులను నిమజ్జనం చేశారు. అయితే మద్యం అమ్మకాల విషయం తెలుసుకున్న పోలీసులు ఒక ఇంటిపై దాడి చేసి మద్యం ఉన్న గదికి తాళం వేశారు. విచారణ అనంతరం కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

కాగా, మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. గురువారం సాయంత్రం నుంచి కొనసాగిన శోభాయాత్ర శుక్రవారం 6.30 గంటలకు ముగిసింది. చివరి నిమజ్జనం సందర్భంగా స్థానిక సీఐ రమేష్, ఎస్సై ప్రవీణ్‌లు కరత్వాడ చెరువులో దిగి నిమజ్జనంగావించారు. నిమజ్జనం పూర్తయ్యేంత వరకు అల్లర్లు జరుగకుండా యువకులు సహకరించగా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కాగా, లోకమాన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ వారు భక్తులకు పులిహోర ప్యాకెట్లను, తాగునీటి ప్యాకెట్లను సరఫరా చేశారు.

● నేరడిగొండలో ఘనంగా వినాయక నిమజ్జనం

నేరడిగొండ: మండల కేంద్రంలో శుక్రవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గ్రామాభివృద్ధి కమిటీతో పాటు యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. కాగా గురువారం రాత్రి పలుచోట్ల ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం గ్రామంలోని పుర విధుల్లో వినాయకుణ్ణి ఊరేగించి శుక్రవారం ఉదయం సమీపంలో గల వాగులో నిమజ్జనం చేశారు. ఇచ్చోడ సీఐ భీమేష్, నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్‌లు ఎలాంటి ఆవాఛనీయ సంఘటన జరుగకుండా బందోబస్తును చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, గ్రామాభివృద్ధి కమీటీ చైర్మన్ ఏలేటి రవిందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, చింటు, శ్యామ్, సురేందర్, లింబాజీ, సురేష్ రాజశేఖర్ రెడ్డి, శేఖర్, ప్రదీప్, తదితరులు ఉన్నారు.

కులవృత్తులు, చేతివృత్తుల వారికి వరం పీఎం విశ్వకర్మ యోజన : ఎంపీ

ఉట్నూర్, సెప్టెంబరు 20: ప్రధానమంత్రి ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకం కులవృత్తులు చేతివృత్తుల వారికి వరం లాంటిదని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఈనెల 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మొదటి విడత శిక్షణ పొందిన వృత్తి కళాకారులు 21 మందికి సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన సందర్భంగా జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీఎం విశ్వకర్మ తొలి వార్షికోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో ఉన్న పీఎంఆర్‌సీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, పాయల శంకర్, కలెక్టర్ రాజర్షి షా, జాయింట్ డైరెక్టర్ విద్యానంద్, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహారాష్ట్రలోని వార్ధ నుంచి వర్చువల్‌గా కార్యక్రమాన్ని ప్రారం భించి మాట్లాడారు. కాగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ తెరమీద ప్రధానమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ యువతకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మూలన పడి ఉన్న ఐటీఐలను పునరుద్ధరిస్తున్నారని అన్నారు. పాయల శంకర్ మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. అంతకుముందు మొదటి విడతలో శిక్షణ పొందిన 21 మందికి సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా అధికారులు, శిక్షణ పొందిన అభ్యర్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


కోసుపటేల్‌గూడ రోడ్డుకు శ్రమదానం చేస్తున్న గ్రామస్థులు

ఊరంతా ఒక్కటయ్యారు.. రోడ్డును బాగుచేసుకున్నారు!!

సిరికొండ రూరల్, సెప్టెంబరు 20: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రం నుంచి కోసుపటేల్‌గూడకు వెళ్లే రోడ్డు పెద్ద గుంతలు ఏర్పడి కోతకు గురైంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురికావడంతో గ్రామస్థులంతా ఒక్కటై చేయి చేయి కలిపి గుంతలు పడిన చోట రాళ్లు, మొరం వేస్తూ దారిని బాగుచేసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు తమ సమస్యను విన్నవించినా పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా తమ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. కార్యక్రమంలో గ్రామపటేల్ కుమ్రం రావూజీ, కుమ్రం జంగుబాపు, కొరెంగ నాగు, కుమ్రం కోసేరావ్, కుమ్రం జనార్దన్, శివకుమార్, ఆనంద్‌రావ్, రమేష్, మారుతి, ఇస్రు, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

పాఠశాలలో ప్రత్యేకాధికారి తనిఖీలు


తలమడుగు, సెప్టెంబరు 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి గజానంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు అందించాలన్నారు. అదే విధంగా మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బీసీ హాస్టల్‌లో తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వసతిగృహాల్లో జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇందులో ఎంపీడీవో చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రావు, హాస్టల్ వార్డెన్ నరసింహులు, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి'

ఆదిలాబాద్, సెప్టెంబరు 20: ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో డీపీఆర్‌వో ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు శుక్రవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాకారులు తమ ఆట పాటల ద్వారా పరిసరాల పరిశుభ్రత, దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ.. తప్పిన ప్రమాదం

తలమడుగు, సెప్టెంబరు 20: మండల కేంద్రంలో ప్రశాంత్‌రావు ఇంటి వద్ద శుక్రవారం ఉదయం కరెంట్ తీగ ఒక్కసారిగా తెగిపడటంతో పక్కన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్థులు వాపోయారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో లూజు లైన్లను క్రమబద్దీకరించకపోవడంతో కరెంట్ తీగ ఒక్కసారి తెగిపోవడం పట్ల గ్రామస్థులు భయంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో కరెంట్ బంద్ చేయడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు వచ్చి తీయబడిన కరెంట్ తీగను సరిచేసి విద్యుత్ సరఫరాను అందించారు.


తలమడుగులో విద్యుత్ స్తంభం నుంచి తెగిపడిన కరెంట్ తీగ


విద్యుత్ స్తంభానికి వేలాడుతున్న కరెంట్ వైర్లు




పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

లక్ష్మణచాంద, సెప్టెంబరు 20: పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పసుపుల భాగ్యవతి అన్నారు. శుక్రవారం మండలంలోని మునిపెల్లిలో నిర్వహించిన 'పోషణ అభియాన్ - పోషణ మాసం' అనే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులు, గ్రామస్థులను చైతన్యపరిచేలా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందాలంటే పౌష్టికాహారం అందించేలా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.



- గోదావరికి ఇరువైపులా భద్రాచలం తరహాలో నిర్మాణం
- పరివాహక గ్రామాలను వరద నుంచి కాపాడేందుకు ప్లాన్
- 40 కిలోమీటర్ల పొడవుతో నిర్మాణానికి ప్రపోజల్స్
- 70 కోట్లతో అంచనాలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ప్రజల ఆశలు



ఖానాపూర్ వద్ద గోదావరి నది

అటకెక్కిన కరకట్టల ప్రతిపాదన!

నిర్మల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఏటా వర్షాకాలంలో వరద ముంపునకు గురవుతున్న గోదావరి నది పరివాహక గ్రామాలను ఆ వరద నుంచి రక్షించేందుకు ఇరిగేషన్ అధికారులు గత రెండేళ్ల క్రితం పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అప్పటి బీఆర్ఎస్ సర్కార్‌కు నివేదించారు. బీఆర్ఎస్ సర్కార్ మొదట ప్రతిపాదనలను రూపొందించాలని ఆదేశించి ఆ తర్వాత రూపొందిన ప్రతిపాదనలను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇదిలా ఉండగా ఏళ్ల నుంచి గోదావరి పరివాహక గ్రామాలను వరద ముప్పు వెంటాడుతున్న క్రమంలో ఇరిగేషన్ అధికారులు కరకట్టల నిర్మాణ అంశానికి ప్రాధాన్యతనిచ్చారు. ప్రతీ వర్షాకాలంలో వరద ముప్పు అధికారులకు అటు పరివాహక గ్రామాల ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతున్న అంశాన్ని ఆఫీసర్లు సీరియస్‌గా తీసుకున్నారు. ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ, పంచాయతీ యంత్రాంగమంతా వర్షాకాలంలో వరద ముప్పును వేయి కళ్లతో పహారా కాయాల్సి వస్తోంది. ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్ల దిగువ నుండి మొదలయ్యే గోదావరి నది ఖానాపూర్ వరకు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంటుంది. ఎగువ మహారాష్ట్ర నుండి వరద ఉధృతి పెరగడంతో ఈ ప్రాజెక్టు గేట్లు పైకెత్తి దిగువ గోదావరికి నీటిని విడుదల చేస్తుంటారు. ఒకేసారి లక్షల క్యూసెక్కుల నీరు వరద రూపంలో ప్రవహిస్తున్న కారణంగా గోదావరి నది ఉప్పొంగుతుంటుంది. ఈ సమయంలో నదికి ఇరువైపులా ఉన్న పరివాహక గ్రామాలన్నీ వరద ముంపునకు గురవుతుండడం సహజంగా మారుతుంది. వర్షాకాలంలో వరద వచ్చిందంటే ఈ పరివాహక గ్రామాల ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతుంటారు. అలాగే ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ వరద నుండి కాపాడుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తుంటారు. దీనికోసం గ్రామాల్లో సైరన్లు మోగించడం, దండోరాలు వేయించడం, మైకులలో ప్రచారం చేయడం లాంటివి జరుగుతున్నాయి. ప్రధానంగా మత్స్యకారులు, అలాగే పశువుల కాపరులతో పాటు నదికి ఆనుకొని ఉన్నగ్రామాల ప్రజలంతా వర్షాకాలంలో ముప్పును ఎదుర్కొంటుండడం సహజంగా మారింది. దాదాపు 15 గ్రామాలకు పైగా ప్రతి ఏటా గోదావరి నది వరద కారణంగా ముంపుకు గురవుతున్నాయి. దీంతోపాటు పరోక్షంగా మరికొన్ని గ్రామాలు కూడా ఇబ్బందుల పాలవుతున్నాయి. గోదావరి నది పరివాహక గ్రామాలను వరద నుంచి కాపాడేందుకు అధికారులు భద్రాచలం తరహాలో కరకట్టల ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. అప్పటి బీఆర్ఎస్ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో ఇరిగేషన్ అధికారులు కరకట్టల ప్రతిపాదనలపై సమీక్ష జరిపారు. బీఆర్ఎస్ సర్కార్ దీనిపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించింది. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. భద్రాచలంలో గోదావరి నది వరద ఉధృతి నుండి ఆ ప్రాంతాన్ని కాపాడేందుకు నిర్మించిన కరకట్టలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్న అంశాన్ని పరిగణలోకి తీసుకున్న అధికారులు జిల్లాలోని గోదావరి నదికి ఇరువైపులా కూడా కరకట్టలను నిర్మించాలని తలపెట్టారు. దీనికి అనుగుణంగానే ప్రతిపాదనలు సైతం రూపొందించి సర్కార్‌కు అందించారు. అయితే ఆగమేఘాల మీద ప్రతిపాదనలను రూపొందింపజేసిన సర్కార్ ఆతర్వాత ఆ ప్రతిపాదనలను పట్టించుకోలేదు సరికదా నిధులు సైతం మంజూరు చేయలేదు. దీంతో ఈప్రతిపాదనలు అటకెక్కాయి.

40 కిలో మీటర్ల పొడవుతో..

సోన్ నుంచి ప్రారంభమయ్యే గోదావరి నది ఖానాపూర్ వరకు దాదాపు 40కిలోమీటర్ల పొడవుతో ప్రవహిస్తుంటుంది. ఈ నలభై కిలో మీటర్ల పొడవును పరిగణలోకి తీసుకున్న అధికారులు మొత్తం నదికి ఇరువైపులా కరకట్టలను నిర్మించాలని యోచిస్తున్నారు. దీనికోసం దాదాపు రూ.70కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే భద్రాచలంలో నిర్మించిన కరకట్టల తరహాలోనే కాకుండా మరింత శాస్త్రీయతను జోడించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటూ ఈ నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నారు.



15 గ్రామాలకు వరద ముప్పు

ప్రతీఏటా గోదావరి నది వరద ఉధృతి కారణంగా ఈనది పరివాహకంలోని దాదాపు 15 గ్రామాలు ప్రత్యక్షంగా ముంపుకు గురవుతుండగా మరికొన్ని గ్రామాలు పరోక్షంగా ప్రభావితమవుతున్నాయి. సోన్ నుండి మొదలుకొని కూచన్‌పెల్లి, ధర్మారం, పార్‌పెల్లి, మునిపెల్లి, చింతల్‌చందా, మామడ మండలంలోని కమల్‌కోట్, పొన్కల్, ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్, మేడంపల్లి, బాదన్‌కుర్తి, ఖానాపూర్ గ్రామాలు గోదావరి నది ప్రవాహ ఉధృతికి ప్రతీఏటా ముంపు బారిన పడుతున్నాయి. ఈ గ్రామాలతోపాటు గోదావరి నదికి ఉప నది అయిన స్వర్ణ నది పరివాహకంలోని పలు గ్రామాలు కూడా ముంపు బారిన పడుతున్నాయి. స్వర్ణ ప్రాజెక్టు నుంచి మాదాపూర్ వరకు గల గ్రామాలతోపాటు నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ కూడా వరద ఉధృతికి ముంపునకు గురవుతోంది.

కాంగ్రెస్ సర్కార్‌పై ఆశలు

గోదావరి పరివాహక ప్రాంతాలను వరద ముప్పు నుంచి కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఇటు అధికారులు, అటు స్థానికులు కోరుతున్నారు. ఈ కరకట్టల నిర్మాణ ప్రతిపాదనలను అప్పటి బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ అంశానికి ప్రాధాన్యత నివ్వాలని వీరంతా డిమాండ్‌చేస్తున్నారు. ఇప్పటికే వరదల వల్ల జరుగుతున్న నష్టంపై సీరియస్‌గా స్పందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్టల నిర్మాణాలకు మోక్షం కల్పించవచ్చని స్థానికులు ఆశిస్తున్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ జానకీ షర్మిల

పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు20: వినాయక నిమజ్జనంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన నిర్మల్, ముథోల్, ఖానాపూర్, భైంసా సిబ్బంది 128మందికి ఎస్పీ జానకి షర్మిల శుక్రవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాపోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా పూర్తిచేశారని అభినందించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి, ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ముథోల్, సెప్టెంబరు20: ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి ఆనంద్ రావు అన్నారు. మండలంలోని ముద్గల్ గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్రైడేలో భాగంగా పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆశావర్కర్ ప్రేమల, వీవోఏ ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, కారోబారి గణపతి, తదితరులున్నారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

దస్తురాబాద్, సెప్టెంబరు20: విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధిత మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో శేలేంద్ర కన్నయ్య, ఎల్‌టి రాజేందర్, ఆసుపత్రి సిబ్బంది రమ్య, పల్లవి, ఏఎన్ఎం రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ తిరుమల, ఆశాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

తానూర్, సెప్టెంబరు20: తానూర్‌లో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుద పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ సెప్టెంబరు 17 ముమ్మాటికీ విలీనమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి, సీపీఐ జిల్లా కన్వీనర్ అనంతరావు, మెంబర్ కొండిబా, గౌతమ్, శివాజీ, బదర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్

ఇండోర్ గేమ్స్ ప్రారంభం

నిర్మల్‌కల్చరల్, సెప్టెంబరు20: నిర్మల్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్‌ఈశ్వర్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ క్రీడాకారిణి పీవీ సింధును ఆదర్శంగా తీసుకొని ప్రతిభ కనబర్చాలని అభిలాషించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఆమెడ కిషన్, అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, రవీందర్‌గౌడ్, భోజన్న, అన్నపూర్ణ, జమున, అంబాజీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు20: విశ్వనాథ్‌పేట్ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8:30 నుంచి 11:30వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు. వ్యవసాయ మార్కెట్, మోచిగల్లీ, బుధవార్‌పేట్, గాంధీచౌక్, కబుతర్ కమాన్, నాయకుడివాడ, బోయవాడ, రామారావుబాగ్, సాయిబాబా ఆలయం, వైఎస్ఆర్ కాలనీ, గాజులపేట్, డాక్టర్స్‌లేన్ ప్రాంత వాసులకు అసౌకర్యం కలుగుతుందని ఈ సంద్భంగా తెలిపారు.

ఖానాపూర్ ఎస్సైగా రాహుల్ గైక్వాడ్ బాధ్యత స్వీకరణ

ఖానాపూర్, సెప్టెంబరు20: ఖానాపూర్ ఎస్సైగా రాహుల్ గైక్వాడ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. స్థానిక ఎస్సైగా విధులు నిర్వహించిన లింబాద్రి నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో దస్తురాబాద్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ గైక్వాడ్‌ను ఖానాపూర్ ఎస్సైగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. యువత మత్తు పానీయాల బారిన పడవద్దని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటివి ఉపయోగించే వారిని ఉపేక్షించబోనన్నారు.

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

భైంసారూరల్, సెప్టెంబరు20: మండలంలోని దేగాం గ్రామానికి చెందిన కోనేరు పోశెట్టి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేగాం గ్రామానికి చెందిన కోనేరు పోశెట్టి (26) కూలిగా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. మృతుడి తల్లి పిటిషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మద్యం మత్తులో మరొకరు..

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామానికి చెందిన దావుల నరేష్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేగాం గ్రామానికి చెందిన దావుల నరేష్‌కు గత ఐదేళ్ల క్రితం మయూరితో వివాహైంది. గత కొద్దిరోజుల నుంచి భార్యభర్తల మధ్య మనస్పర్థాలు రావడంతో మయూరి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి నరేష్ మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. మృతుడి అన్న పోతన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ఉపాధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి

దస్తురాబాద్, సెప్టెంబరు 20: ఉపాధిహామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన మూడో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీలో రైతులకు అనేకరకాల ఉపయోగకరమైన పనులు ఉన్నాయన్నారు. మండ లంలోని అన్ని గ్రామాల ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి 13 గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ వివరాలను ప్రస్తావించారు. ముఖ్యంగా అటవీశాఖ పరిధిలో జరిగిన పనుల వివరాలు శాఖ అధికారులు ఇవ్వకపోవడం, చేసిన పనులను చూపించకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఉపాధిహామీ పనులలో 100 రోజులు నిండిన వ్యక్తులకు రోజుకూలీ రాకపోవడం, బాబ్ కార్డు ఇవ్వకపోవడం, కూలీల సంతకాలు తీసుకుపోవడం ఇలాంటి సమస్యలు ప్రస్తావించారు. గ్రామ పంచాయతీలలో సెక్రటరీ వ్యవస్థ కీలకమైందని, ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల పనితీరు మెరుగుపర్చుకోవాలని కోరారు. మెటీరియల్ పేమెంట్స్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అనంతరం మూడో సామాజిక తనిఖీల్లో భాగంగా రూ.26వేలు రికవరీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రమేష్, విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో రమేష్‌రెడ్డి, ఏపీవో రవి ప్రసాద్, ఏపీఎం గంగాధర్, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి

ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు20: అర్హులైన ప్రతిఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవాలని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయాలన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ నూతన ఎస్సైగా శంకర్

దస్తురాబాద్, సెప్టెంబరు20: దస్తురాబాద్ నూతన ఎస్సైగా ఆర్. శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఎస్సైగా విధులు నిర్వహించిన రాహుల్ గైక్వాడ్ బదిలీపై ఖానాపూర్ వెళ్లగా, పెంబి మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎన్. శంకర్ బదిలీపై వచ్చాడు. అనంతరం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

విద్యార్థులు వివిధ అంశాలపై

నైపుణ్యం పెంపొందించుకోవాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

దిలావర్‌పూర్, సెప్టెంబరు 20: ప్రతీ విద్యార్థి వివిధ అంశాలపై అవగా హనతో కూడిన నైపుణ్యం పెంపొందించుకోవాలని కలెక్టర్ అభిలాష అభిన వ్ అన్నారు. శుక్రవారం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బాలశక్తి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత, వ్యక్తిగత ఆరోగ్యఅభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్, క్షేత్రస్థాయి ప రిశీలన తదితర అంశాలపై మంచి నైపుణ్యం పెంపొందించాలన్న ఉద్దేశ్యం తో బాలశక్తి కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ నాలుగు అంశాల్లో విద్యార్థులు నైపుణ్యం సంపాదిస్తే భవిష్యత్ బంగారు బాట అవుతుందన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు యోగా, కరాటే, వ్యాయామాల్లో శిక్షణ ఇస్తారన్నారు. అలాగే ఆర్థిక అక్షరాస్యతలో భాగంగా పొదుపు, బ్యాంకు లావాదేవీలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. విద్యార్థులు బాలశక్తిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్‌రెడ్డి, ఎల్‌డీఎం, డీఎంహెచ్‌వో డా.రాజేందర్, ఎంపీడీవో అరుణరాణి, ఎస్‌వో అపర్ణ, ఏపీవో దివ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు



దోమల నివారణకు మందును పిచికారీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

వ్యాధుల నివారణకు ముమ్మర చర్యలు

భైంసా, సెప్టెంబరు20: పట్టణ పరిధిలో వ్యాధుల నివారణకు మున్సిపల్, ఆరోగ్యశాఖల అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. ఇటీవల పట్టణ పరిధిలో డెంగ్యూ కేసులు వెలుగు చూసిన నేపథ్యంలో రెండుశాఖలకు చెందిన అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగానే శుక్రవారం పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.ఫిర్దోస్ జబీన్, సబ్‌యూనిట్ ఆఫీసర్ కలీమొద్దీన్, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ అనీస్‌లు వివిధ వార్డుల పరిధిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై చైతన్యపరిచారు. మున్సిపల్ సిబ్బంది దోమల నివారణకు వార్డుల వారీగా టెమోపాస్ మందును పిచికారీచేశారు. అపరిశుభ్ర వాతవరణం నెలకొన్న ప్రాంతాలను శుభ్రపరచి బ్లీచింగ్‌పౌడర్ చల్లే చర్యలు నిర్వహించారు. మురికినీరు నిల్వ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేశారు. ఇందులో అర్బన్ ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు.

ఆదర్శ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

కుంటాల, సెప్టెంబరు, 20: మండల కేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణ రావు, కుంటాల మండల అధ్యక్షులు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు బర్కుంట నవీన్, జిల్లా బాధ్యులు సక్రపు గజేందర్, సిద్దిరాంలు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి: డీఎల్‌పీవో

నర్సాపూర్(జి), సెప్టెంబరు 20: ఇంటి ఆవరణ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీవో రమేష్, ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి సూచించారు. డ్రై డేలో భాగంగా నర్సాపూర్(జి) మండల కేంద్రంలో పర్యటించి పాత కుండలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఇంటిపరిసరాల్లో మురికి గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం నందన్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని, పాఠశాలలను సందర్శించి పలు సూచనలు, సలహాలు అందించారు. వారితో పాటు మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ కార్యదర్శి వీణ రెడ్డి, ఆశాలు ఉన్నారు.

